# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

గురువారం 14 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 14, 2023
RAJANNA SIRCILLA
పేజీలు : 8
PAGES


## మన ఊరికి-మన ఎమ్మెల్యే



మల్లాపూర్: దివ్యాంగుడి దరఖాస్తును పరిశీలిస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

..మధ్య పేజీలో

ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను త్వరగా పరిష్కరించడం కోసం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'మన ఊరికి–మన ఎమ్మెల్యే' పేరుతో చేపట్టిన కార్యక్రమాన్ని బుధవారం వేకువజామున అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

-మల్లాపూర్, డిసెంబర్ 13

# సిరిసిల్లకు స్వచ్ఛహారం

- పట్టణ శివారులోని ఫస్ట్ బైపాస్‌లో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్
- ఆరెకరాల్లో రూ.61.5 కోట్లతో నిర్మాణం • 19.3 మిలియన్ లీటర్ల నిల్వ సామర్థ్యం
- ఎమ్మెల్యే కేటీఆర్ పర్యవేక్షణలో వేగంగా పనులు
- త్వరలోనే ప్రారంభానికి ఏర్పాట్లు
- తీరనున్న పట్టణ వాసులు, రైతుల ఇబ్బందులు

..మధ్య పేజీలో





నిర్మాణంలో ఉన్న క్లోరినేషన్ ట్యాంక్

సిరిసిల్ల పట్టణ శివారులో నిర్మిస్తున్న ఎస్‌టీపీ ప్లాంట్, పూర్తయిన అడ్మినిస్ట్రేటివ్ భవనం

కార్మిక క్షేత్రమైన సిరిసిల్లలో స్వచ్ఛహారం (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) చకచకా సిద్ధమవుతున్నది. మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్ చొరవతో ఆరెకరాల్లో రూ. 61.50 కోట్లతో నిర్మిస్తున్న మురుగునీటి శుద్ధీకరణ ప్లాంట్ ఆఖరి దశకు చేరుకున్నది. 19.3 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన ఎస్టీపీని త్వరలోనే అందుబాటులోకి తెచ్చేందుకు బల్దియా యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నది. ఇన్నాళ్లూ డ్రైనేజీ నీటి చేరికతో మురికికూపంలా మారిన మానేరు స్వచ్ఛతను సంతరించుకోనుండగా పట్టణ జనం హర్షం వ్యక్తం చేస్తున్నది.

-రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ)

.. 3లో

## జిల్లాను అన్నింటా అగ్రగామిగా నిలుపుతా

- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్
- మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి జిల్లాకు..
- ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు, నాయకులు

.. 8లో



మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

## పెద్దపల్లి జిల్లాలో 'లంచ్ అండ్ లెర్న్'

- శ్రీకారం చుట్టిన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- రంగంపల్లి మైనార్టీ బాలికల స్కూల్‌లో ప్రారంభం
- ప్రతి బుధవారం కార్యక్రమం
- నాణ్యమైన బోధన, భోజనమే లక్ష్యం

.. 7లో



పెద్దపల్లి: రంగంపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

## రోడ్డున పడ్డాం.. ఆదుకోండి



మెట్‌పల్లి : నిరసన వ్యక్తం చేస్తున్న ఆటో, మ్యాజిక్, జీపు డ్రైవర్ల అసోసియేషన్ సభ్యులు

ఆటోలకు సరైన గిరాకీ లేక తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో, మ్యాజిక్, జీపు డ్రైవర్లు విజ్ఞప్తి చేశారు. ప్రతి డ్రైవర్‌కు పింఛన్ అమలు చేసి, ప్రతి వాహనంపై గ్రీన్ ట్యాక్స్ ఎత్తివేయాలని, పరిమితి ఫిట్నెస్ ట్యాక్స్ చలాన్లు ఎత్తివేయాలని కోరారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాలోని రాయికల్, మెట్‌పల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేటలో ధర్నాలు చేసి, అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

- సిరిసిల్లరూరల్ /ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 13

# ఆధార్ అప్‌డేట్ గడువు పెంపు




- మార్చి14 వరకు పొడిగింపు
- మార్పులు, చేర్పులకు అవకాశం

..మధ్య పేజీలో

వ్యక్తుల ప్రాథమిక గుర్తింపునకు మూలాధారమైన ఆధార్ వివరాలు ఉచితంగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును ఉడాయ్ మరోసారి పొడిగించింది. వచ్చే ఏడాది మార్చి 14 వరకు పెంచుతూ, యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే మూడు సార్లు గడువు పెంచగా, ఇటీవల పెంచిన గడువు ఈ నెల 14 (గురువారం)తో ముగియనున్నది. యూఐడీఏఐ గణాంకాల మేరకు ఆధార్ పొంది పదేళ్లు పూర్తయి తిరిగి పునరుద్ధరించుకోవాల్సిన వారు ఇంకా లక్షల్లో ఉండడంతో మరోసారి గడువు పొడిగించామని ఆధార్ జిల్లా మేనేజర్ తెలిపారు. -కరీంనగర్ కలెక్టరేట్, డిసెంబర్ 13

## లక్ష్యానికి చేరువలో కొనుగోళ్లు

- ఇప్పటి వరకు 1,39,315 క్వింటాళ్ల ధాన్యం సేకరణ
- రానున్న 20 రోజుల్లో పూర్తి చేసేలా ఏర్పాట్లు



పెద్దపల్లి : ఓదెలలో ధాన్యం మ్యాచర్ చూస్తున్న నిర్వాహకులు

.. 2లో